


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**నిజామాబాద్ కామారెడ్డి**

శుక్రవారం 24 జనవరి 2025 6 పేజీలు




### స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల

## పెంపు ఇంకెంత కాలం ?

- మీ వైఖరితో బీసీలకు తీరని అన్యాయం
- రిజర్వేషన్ల పెంపును విస్మరిస్తే ఊరుకోబోం
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాల్సిందే
- సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలం తాత్సారం చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ మేరకు గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి 2024-25 బడ్జెట్ లో అరకొర కేటాయింపులు చేసి తొలి ఏడాదే కామారెడ్డి డిక్లరేషన్ ను సీఎం రేవంత్ రెడ్డి ఉల్లంఘించారని విమర్శించారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ వర్గాల్లో ఏ మాత్రం విశ్వాసం లేదని, ఈ వైఖరితో రాష్ట్రంలో బీసీలంతా తీరని అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. "కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం. "కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీలకు రిజర్వేషన్ల పెంపు" అని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్పష్టంగా పేర్కొని ఉంది. 6 నెలలు గడిచాయి... ఏడాది గడిచింది.. అయినా కూడా రిజర్వేషన్ల పెంపునకు అతీగతీ లేదు. అశాస్త్రీయంగా బీసీ గణన నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేయడమే మీ (మిగతా 2లో)

### అర్హులైన వారందరికీ

## సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు

- రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని బాన్సువాడ పట్టణంలో 13వ, 15వ వార్డులలో వార్డుసభ పోతంగల్ మండల పరిధిలో హెగ్డోల్లి, కోటగిరి మండల పరిధిలో అడ్కాస్ పల్లి, బస్వాపూర్ గ్రామాల్లో గ్రామసభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచా రం మాట్లాడుతూ., అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు అని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడానికే ఈ గ్రామ సభలు నిర్వహించుకున్నామని అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, వాటిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ (మిగతా 2లో)




### బిచ్కుందలో

## గ్రామ సభ గంధరగోళం...

- ఇదేనా ప్రజాపాలన అని మండిపాటు...
- ఒక వైపు తోపులాట.... ఒకవైపు దరఖాస్తుల స్వీకారణ....
- ఎజెండా ప్రారంభించకముందే వాగ్వాదం
- పూర్తి పోలీస్ పహారాలో కొనసాగిన గ్రామ సభ
- అసహనం లో గ్రామస్తులు, సరైన అవగాహన కల్పించని అధికారులు
- పోలీసుల రంగప్రవేశం తో మళ్ళీ ప్రారంభమైన గ్రామసభ....



**సూర్య బిచ్కుంద**



ఒకవైపు తోపులాట, మరోవైపు దరఖాస్తుల స్వీకరణతో బిచ్కుంద గ్రామ సభ కొనసాగింది. గురువారం నిర్వహించిన గ్రామసభలో రసాభాస నెలకొంది. సభ లో ఎజెండా, సభ ప్రారంభం కాకముందే గ్రామస్తులు అధికారులను రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నిలదీయడంతో ఎమ్మార్వో సురేష్ సమాధానం చెప్పడానికి ప్రయత్నించినా, సమాధానం వినకుండానే గ్రామస్తులు ఒక్కసారిగా లేవడంతో గందరగోళం నెలకొంది. అక్కడికి వచ్చిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదంతో తోపులాట చోటు చేసుకుంది. సభలో మాట్లాడే హక్కు తమకు లేదా అని, ఇది రాజకీయ మీటింగా, గ్రామసభనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పూర్తి పోలీసుల పహారాలో గ్రామసభ నిర్వహించారు. సభలో పలువురిని మాట్లాడనీయకుండా మైకు లాక్కోవడంతో (మిగతా 2లో)

### వివరాలను వెంటది వెంట

## ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- బాలుర గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన తో పాటు, గ్రామ సభల ద్వారా సేకరించిన వివరాలను వెంటదివెంట ఆన్ లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. బోధన్ మండలం బండార్ పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో కలెక్టర్ (మిగతా 2లో)

### అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో

## ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని (మిగతా 2లో)

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు ఇంకెంత కాలం ?

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచనగా కనిపిస్తోంది." అని తెలిపారు. కుల గణన పూర్తయ్యి కూడా చాలా కాలం అవుతుందని, కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ వివరాలను బహిర్గతం చేయలేదని ఎండగట్టారు. ఆ వివరాలను తక్షణమే బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని, డెడికేటెడ్ కమిషన్ నివేదిక సిద్ధమైనట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. " బీసీల అంశాల పట్ల మీ ప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యం వహిస్తోంది ? బీసీలంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు చులకన ? 6 నెలల్లోపే అమలు చేస్తామన్న హామీ 12 నెలలు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదు ? హామీని అమలు చేయడానికి ఇంకెంత కాలం పడుతుంది ?" అని ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది పూర్తయ్యిందని, మండల, జిల్లా పరిషత్ ల పదవీకాలం కూడా ముగిసిందని, ప్రస్తుతం గ్రామాల్లో ప్రజా పాలన కాకుండా ప్రత్యేకాధికారుల పాలన సాగుతోందని వివరించారు. కానీ మీ ప్రభుత్వానికి త్వరగా రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలన్న సోయి లేనట్లు అర్థమవుతోందని అనుమానం వ్యక్తం చేశారు. బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాల్సిందేనని తేల్చిచెప్పారు. కుంటి సాకులు చెప్పి ఇచ్చిన మాట కంటే తక్కువ రిజర్వేషన్లు కల్పిస్తే మాత్రం తెలంగాణ సమాజం మిమ్మల్ని సహించబోదని, బీసీల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మీ మెడలు వంచి హామీని అమలు చేయించుకుంటామని హెచ్చరించారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను తక్షణమే 42 శాతానికి పెంచడానికి చర్యలను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# వివరాలను వెంటది వెంట ఆన్ లైన్ లో నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. గ్రామసభ నిర్వహిస్తున్న తీరును, సదుపాయాల కల్పనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తిస్తూ రూపొందించిన ముసా యిదా జాబితాను పరిశీలించి, గ్రామ సభలో చదివి వినిపించారా? అని అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల కోసం గ్రామ సభలో కొత్తగా వచ్చిన దరఖాస్తుల గురించి ఆరా తీశారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు సమగ్ర వివరాలను ఆన్ లైన్లో అప్లోడ్ చేయించాలని ఆదేశించారు. వివిధ మార్గాల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అనంతరం బోధన్ పట్టణ శివారులో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.


# వివరాలను వెంటది వెంట ఆన్ లైన్ లో నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. గ్రామసభ నిర్వహిస్తున్న తీరును, సదుపాయాల కల్పనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తిస్తూ రూపొందించిన ముసా యిదా జాబితాను పరిశీలించి, గ్రామ సభలో చదివి వినిపించారా? అని అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల కోసం గ్రామ సభలో కొత్తగా వచ్చిన దరఖాస్తుల గురించి ఆరా తీశారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు సమగ్ర వివరాలను ఆన్ లైన్లో అప్లోడ్ చేయించాలని ఆదేశించారు. వివిధ మార్గాల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అనంతరం బోధన్ పట్టణ శివారులో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.


# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థల ఆక్రమణ పై కలెక్టర్ విన్నపం..

సూర్య రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థలానికి సంబంధించి జరిగిన అక్రమాల గురించి మనవి. తేది 03-03-1993న రాజంపేట గ్రామ సర్వే నంబర్ 837లో రెండు ఎకరాల భూమి డబ్బులు తీసుకుని విరాళంగా జూకంటి మోహన్ రెడ్డి మరియు మరికొందరు కలసి DMHO నిజామాబాద్ గారి పేరున దోమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ స్థలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరిగిన తర్వాత, మిగిలిన 12 గుంటల స్థలాన్ని జూకంటి మోహన్ రెడ్డి అక్రమంగా తన కబ్జాలోకి తీసుకొని, చందుపు సత్యనారాయణ రెడ్డి S/o శంకర్ రెడ్డి R/O రామాయం పేట గారి పేరున 2000 లో రిజిస్ట్రేషన్ చేయించారు. గ్రామస్తులు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేయగా, అప్పటి ప్రభుత్వ అండతో గ్రామస్తులపై కేసులు నమోదు చేయించడం జరిగింది. 2004లో MRO బిక్కనూర్ గారి ఆదేశాలతో సర్వేయర్ సర్వే చేసేందుకు ప్రయత్నించగా, జూకంటి మోహన్ రెడ్డి అడ్డుకున్నాడు. ఈ ఘటనపై బిక్కనూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది (C.C. 178/2005). అనంతరం 2012లో గౌరవ JMFC కామారెడ్డి జూకంటి మోహన్ రెడ్డికి రూ. 5,000 జరిమానా విధించారు. అయితే, 2014 నుంచి TRS ప్రభుత్వ అండతో మళ్లీ ఈ స్థలానికి కంచె వేసి ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నించడం ప్రారంభించారు. 2023 డిసెంబర్ 14 న గ్రామస్తులు దీనిని అడ్డుకోవడంతో, TRS ఎమ్మెల్యే అండతో 8 మంది గ్రామస్తులపై రాజంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టించారు. ఇంకా, జూకంటి మోహన్ రెడ్డి సర్వే నంబర్లు 576 మరియు 569లో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని తన పేరున మార్చుకొని పాసు పుస్తకాలు పొందారు. ఈ భూములకు రైతు బంధు, ఋణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రయోజనాలు పొందారు. అంతే కాకుండా, కొందరి ప్రైవేటు భూములను కూడా కబ్జా చేశారు.కాళేశ్వర ప్రాజెక్ట్ కాలువ కోసం వెళ్లిన ప్రభుత్వ భూమిపై కూడా రూ. 3 లక్షల పరిహారం పొందారు.జూకంటి మోహన్ రెడ్డి ఆక్రమించిన భూములపై, అతని కుటుంబ సభ్యుల పేరుపై ఉన్న భూముల వివరాలపై సమగ్ర విచారణ చేయించవలసిందిగా కోరుతున్నాము. అక్రమ పాసు పుస్తకాలను రద్దు చేసి, అటువంటి భూములపై లభించిన రైతు బంధు, ఇతర పథకాల ద్వారా పొందిన లబ్ధులను రికవరీ చేయాలి. అలాగే, అతని ఆస్తులు 1984లో ఎంత ఉండి, ప్రస్తుతం ఎలా పెరిగాయో ఆరా తీసి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాము.గ్రామ ప్రజలు ఈ విషయమై అధికారుల నుండి న్యాయం ఆశిస్తున్నారు.

# బిచ్కుంద లో గ్రామ సభ గంధరగోళం...

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్థులు అధికారులపైకి ఒక్కసారిగా దూసుకువచ్చారు. సభలో పూర్తి గందరగోళం నెలకొంది. నిజమైన లబ్దిదారుల పేర్లు లిస్టులో రాకుండా అనర్హుల పేర్లు లిస్టులో వచ్చాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారి లిస్టును ఎంఆర్ఓ సురేష్ లిస్ట్ చదివి వినిపించారు. ఒకవైపు తోపులాట కొనసాగుతుండగానే.. మరోవైపు దరకాస్తుల స్వీకరణ ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. సభలో పాల్గొనాలా లేక దరఖాస్తులు చెయ్యాలా అని అయోమయానికి గురయ్యారు. గ్రామస్తులకు పోలీసులు సముదాయించడంతో సభ సజావుగా సాగింది. సభలో గ్రామ ప్రత్యేక అధికారి, సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్,ఏఈఓ శ్రీలేఖ, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది.

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం గాంధారి మండలం మాధవపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ప్రభుత్వ పథకాల అమలు నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఈ నెల 26 నుండి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. భూములు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడం జరుగుతుందని, ఉపాధి జాబ్ కార్డు కలిగి ఉండి, 2023-24 సంవత్సర ంలో కనీసం 20 రోజులపాటు పనులు చేసి ఉండాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కొరకు గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకోవడం కోసం, గతంలో దరఖాస్తు చేసుకోని వారు ప్రస్తుత గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కొరకు ఇండ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని నిరుపేదలు, ఇళ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని వారికి గ్రామ సభ ఆమోదం మేరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి నాలుగు పథకాలలో అర్హులైన ముసాయిదా జాబితాలను గ్రామసభలో చదివి వినిపించడం జరుగుతుందని, వాటిపై ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే తెలియజేయాలని అన్నారు. పథకాలలో అర్హులైన వారికి అమలు పరచడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య ఉందని, నీటి ట్యాంకు ఉన్నప్పటికీ గ్రామంలోని పైప్ లైన్ సరిగా లేదని తెలిపారు. స్వయం సహాయక బృందానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. గ్రామంలోని నిరుపేదలు అర్హత కలిగిన వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.ఈ గ్రామ సభలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ విస్తరణ అధికారి సూర్య ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు బోల్తా విద్యార్థులు సురక్షితం

## - క్లీనర్ బస్సు నడపడంతో ఘటన

## - ఆగ్రహం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు

సూర్య- నవీపేట్



మండలంలో కమలాపూర్ గ్రామ శివారు పోలేరమ్మ ఆలయం వద్ద మండల కేంద్రానికి చెందిన సాహితి ప్రైవేటు పాఠశాల బస్సు దురదృష్టవశాత్తు బోల్తా పడింది. గురువారం ఉదయం మండ లంలోని నాడాపూర్ (నారాయణ పూర్) గ్రామం నుండి ఎప్పటిలాగే 30 మంది విద్యార్థులను తీసుకొని పాఠశాలకు బయలుదేరిన స్కూల్ బస్సు కమలాపూర్ శివారులోని పోలేరమ్మ ఆలయం వద్దకు రాగానే దురదృష్టవశాత్తు వరి పొలంలో బోల్తా పడింది. వరి నాట్లు వేసిన పొలం కావడంతో ఈ దుర్ఘటనలో విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. బస్సు డ్రైవర్ భోజన్న నిర్లక్ష్యంగా వ్యవహరించి క్లీనర్ భోజన్నకు బస్సు ఇవ్వడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు డ్రైవర్, క్లీనర్ కు బస్సు ఇవ్వడం ఏంటని డ్రైవర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు బోల్తా పడగానే పిల్లలు భయంతో పెద్ద కేకలు వేస్తూ, ఏడుస్తూ, వణికిపోయారని ఘటన స్థలానికి చేరుకొని బస్సులో ఉన్న విద్యార్థులను బయటకు తీసిన గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు మినహా విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. స్వల్పంగా గాయపడిన విద్యార్థులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్ఐ మోహన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పునాదులు వేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

సూర్య నిజామాబాద్ ప్రతినిధి

అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు %ం% బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 7వ డివిజన్ న్యాల్కల్ రోడ్, 24వ డివిజన్ గాయత్రి నగర్, 26వ డివిజన్ పెద్ద బజారు, 48వ డివిజన్ కోటగల్లీ గర్ల్స్ హై స్కూల్, 50వ డివిజన్ పెద్ద బజారు, 28వ డివిజన్ గాజుల్ పేట్ వంటి ముఖ్య ప్రాంతాల్లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ: 14వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా ప్రతి డివిజన్‌కు ?10 లక్షల నిధులు కేటాయించామని తెలిపారు. సీసీ రోడ్లు %ం% బీటీ రోడ్ల



నిర్మాణంతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి, నియోజకవర్గ అభివృద్ధి కోసం ?100 కోట్ల నిధుల విడుదలకు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలు నెరవేర్చడం, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడం నా ధ్యేయం," అని చెప్పారు.

**అభివృద్ధి కోసం నిరంతరం కృషి:**

నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాల సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ధన్ పాల్ హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరి సహకారం కోరుతూ, ప్రజల అవసరాలు తక్షణం నెరవేర్చేందుకు అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ నీతూ కిరణ్ , స్థానిక కార్పొరేటర్లు సుక్క మధు (7వ డివిజన్), ఇప్పకాయల సుమిత్ర, కిషోర్ (24వ డివిజన్), బంటు వైష్ణవి, రాము (26వ డివిజన్), బట్టు రాఘవేందర్ (50వ డివిజన్), చందుపట్ల వనిత, శ్రీనివాస్ (48వ డివిజన్), ఇల్లేందుల మమత, ప్రభాకర్ (28వ డివిజన్) సహా పలువురు నాయకులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డుల్లో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండడాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్ ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు. అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఇతర అధికారులు ఉన్నారు.

## సుభాష్ చంద్రబోస్ కు బార్ అసోసియేషన్ నివాళి.

సూర్య నిజామాబాద్ రూరల్




బ్రిటిష్ వలస పాలకుల నుండి భారత దేశ విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితమే నేటి యువతరానికి దిక్సూచి అని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో బోస్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. బ్రిటిష్ పరాయి పాలన వద్దని,భారతదేశాన్ని ,భారత ప్రజలే పాలించుకుంటారని ఎలుగెత్తి చాటిన మహనీయుడని అన్నారు. బోస్ త్యాగానికి గుర్తుగా ప్రతి గ్రామ కూడలిలో విగ్రహం ఉండటమే నిదర్శమని జగన్ పేర్కొన్నారు. భారతమాత ముద్దుబిడ్డగా ఎన్నో త్యాగాలు చేసి చిరస్మరణీయుడిగా నిలిచారని అన్నారు. నేటితరం బోస్ ను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని జగన్ కోరారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,కార్యదర్శి దొన్పల్ సురేష్,కోశాధికారి దీపక్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్ ,న్యాయవాదులు తులసీదాస్ మానిక్ రాజు,ఆశ నారాయణ ఉదయ్ గోవర్ధన్ మెట్టు నరేష్ నాగ సురేష్ రణధీశ్. అరటి నారాయణ అయూబ్ అహ్మద్ ,ఉదయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు స్వయం ఉపాధి కింద రుణాలు..

సూర్య ఇందూర్:

జిల్లాలోని వివిధ రకాల దివ్యాంగులకు తెలియజేయునదేమనగా, 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా 21 సంవత్సరముల నుండి 55 సం. ల మధ్య వయస్సు కలిగిన దివ్యాంగులకు స్వయం ఉపాధి నిమిత్తం నెలకొల్పబోయే చిన్న పాటి వ్యాపారాలకు ఋణము మంజూరుచేయుటకు ఉత్తర్వులు జారీచేయడమైనది.రూ. 50,000/- లోపు సబ్సిడీ శాతం 100% సబ్సిడీ బ్యాంకు మొత్తము యూనిట్టు వాటా మొత్తము 35 కావున 21 సంవత్సరముల నుండి 55 సం. ల వయస్సు కలిగిన దివ్యాంగులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని https://tsobmms.cgg.gov.in/ వెబ్ సైట్ నందు ఇట్టి పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 10 రోజుల లోపు అనగా తేది: 02-02-2025 లోపు సంబందిత అన్ని ధ్రువపత్రములతో దరఖాస్తు చేసుకున్న యెడల ప్రభుత్వ నియమ నిభంధనల మేరకు పథకములు గ్రౌండు చేయబడునని తెలియజేయడమైనది. గమనిక:- గతంలో సబ్సిడీ మరియు లోను మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకొని ఇట్టి పత్రికా ప్రకటన వెలువడిన తేది వరకు ఎలాంటి సబ్సిడీ మంజూరు కాలేని పెండింగు దరఖాస్తుదారులు తిరిగి పైన తెలిపిన వెబ్ సైట్ నందు కొత్తగా మరల దరఖాస్తు చేయుకోనవలయును.ఇతరా వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, నిజామాబాద్ ని అన్ని కార్యాలయ పనివేలలలో సంప్రదించగలరని తెలియజేయడమైనది.

## గ్రామ సభలో గందరగోళం..

**- ప్రజల తిరుగుబాటు తలలు పట్టుకుంటున్న అధికారులు...**

సూర్య- నవీపేట్

ప్రజా పాలన గ్రామసభలలో మూడవరోజు కూడా ప్రజలు అధికారులను నిలదీయడంతో తల పట్టుకుంటున్నారు. మండల కేంద్రంతో పాటు నంది గాంలో ప్రజా పాలన గ్రామసభల్లో ప్రభుత్వం పేదలకు ప్రతిష్టాత్మకంగా అందజేయాలనుకున్న నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక కొరకు గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి రవీంద్రనాయక్ అధ్యక్షతన ప్రత్యేక అధికారి ఎంపీడీవో నాగనాథ్ పథకాల గురించి వివరిస్తుండగా లబ్దిదారుల ఎంపిక సరిగా జరగలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. ఒక వర్గానికి ఎక్కువ లబ్ది చేకూర్చారని గ్రామస్తులకు కాకుండా ఇతర గ్రామాల నుంచి ఇక్కడ వచ్చి నివసిస్తున్న వారికి రేషన్ కార్డులు అధికంగా జారీ చేశారని లింగమయ్య గుట్ట కాలనీలో ఒక్కొక్కరి తమ పేరున నాలుగైదు ప్లాట్లను అక్రమంగా ఆక్రమించు కున్నారని. వీటిపై పూర్తి సర్వే నిర్వహించి అనర్హులని తొలగించి, అర్హులకు అందజేయాలని కోరినారు. దర్యాపూర్ శివారులో 103 సర్వే నెంబరులో గుట్టలు రాళ్లు ఉన్నా కూడా రైతు భరోసకి ఎంపిక చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగాం గ్రామంలో ప్రత్యేక అధికారి డిప్యూటీ తాహసిల్దార్ తెలంగాణరావు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా 161వ సర్వే నెంబరులో అక్రమాలు జరిగాయని దీనిపై గతంలో జిల్లా పాలన అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగినప్పటికీ గ్రామ వ్యవసాయ అధికారి తొలిగించలేదని, చాలామంది అర్హులకు రేషన్ కార్డుల లిస్టులో పేర్లు రాలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలకు మంచి స్పందన

సూర్య మోర్తాడ్



మోర్తాడ్ మండలం పరిధి దొన్ పాల్, శెట్ పల్లి, రెండు గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన గ్రామసభలకు ఆయా గ్రామాల్లో ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది. గ్రామ సభల్లో రైతు భరోసా, రేషన్ కార్డు, ఆహార భద్రత, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై గ్రామ ప్రజలకు అధికారులు వివరంగా వివరిస్తున్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డు విషయంలో గానీ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద దరఖాస్తు చేసుకొని వారికి గ్రామ సభల్లో అవకాశం ఇస్తున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూరుతుందని ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అధికారులు గ్రామ ప్రజలకు స్పష్టం చేస్తున్నారు. ఏదైనా పథకం కింద దరఖాస్తు చేసుకుంటే వారి పేర్లు జాబితాలో రానిపక్షంలో మండల కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అవకాశం కల్పిస్తున్నారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులు అయితే వారికి పథకం వర్తింపజేయడం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. ఈ గ్రామసభల్లో తహసీల్దార్, ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి, వ్యవసాయ అధికారి, డిప్యూటీ తాసిల్దార్, ఏపీవో, ఏఈఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడే ప్రజా పాలన గ్రామసభ

సూర్య మోర్తాడ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభ శుక్రవారం ఆర్ ఎన్ బి, ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పుప్పాల అశోక్ తెలిపారు. ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం మోర్తాడ్ మండల కేంద్రంలో నిర్వహించే గ్రామ సభకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గ్రామ సభలో పాల్గొనేందుకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహకార లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఇట్టి గ్రామసభ లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ప్రకటనలో అశోక్ విన్నవించారు.

## దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ

సూర్య రెంజల్



సంక్షేమ పథకాల దరఖాస్తుల ను స్వీకరించడం నిరంతర ప్రక్రియ కొనసాగి ంచడం జరుగుతుందని తహసిల్దార్ శ్రవణ్ కుమార్, అన్నారు. గురువారం మండలంలోని నీలా, పేపర్ మిల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభల లో లబ్ధిదారుల పేర్లను తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతు ందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఒకవేళ నమోదు కాకపోయి ఉంటే వారు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు లను నిరంతర ప్రక్రియగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ డీఈ మున్ని నాయక్, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సాయిలు, భాస్కర్, నాయకులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## సీనియర్ న్యాయవాది సదానంద్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్

సూర్య ఇందూరు




నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ పొద్దుటూరు సదానంద్ రెడ్డి గురువారం మృతి చెందారు.ఆర్మూర్ మండలం ఇస్సపల్లి గ్రామానికి చెందిన ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుండి లా పట్టాభద్రులై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకుని నిజామాబాద్ జిల్లాకోర్టు లో న్యాయవాదిగా యాభై ఏళ్లకు పైగా ప్రాక్టీస్ చేశారు. ఆయన మృతికి సంతాప సూచకంగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడు తూ సుదీర్ఘకాలం న్యాయవాదిగా పనిచేసి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామాల రైతులకోసం న్యాయస్థానాలలో పలు సివిల్ దావాలు వేసి విజయం సాధించారని తెలిపారు.రెడ్డి మృతికి రెండు నిమిషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించినట్లు తెలిపారు.బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ర్ కిరణ్ కుమార్ గౌడ్,తుల గంగాధర్ మాట్లాడారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ భరోసా పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశం

## - డిఆర్డిఏ పిడి సురేందర్ -నిలదీతల మధ్య కొనసాగిన గ్రామసభలు

**సూర్య,లింగంపేట్**

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ భరోస పథకాలను అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని డిఆర్డిఏ పిడి సురేందర్ అన్నారు.ఆయన లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి మలహరి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ఇందిరమ్మ గ్రామ సభల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన అర్హులైన ప్రతి పేదవాడికి పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసకు కుటుంబంలో ఎవరి పేరున భూమి ఉన్న వారికి ఆత్మీయ భరోస రాదన్నారు.భూమి లేని నిరుపేదలు ఎవరున్నా ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరాల్లో కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనిచేసి ఉండాలన్నారు.ఇందిరమ్మ



భరోస,ఇందిరమ్మ ఇండ్లు,రానివారు ఎవరు నిరుత్సాహ పడవద్దన్నారు.మండల కేంద్రంలోని కానీ తమ గ్రామాల్లో గ్రామ కార్యదర్శికి కాని దరఖాస్తు చేసుకుంటే అర్హులందరికీ పథకాలు వస్తాయన్నారు. అనంతరం ఎంపిఒ మలహరి మాట్లాడుతూ ఈ గ్రామసభలు వచ్చిన వారి కోసం కాకుండా నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ భరోస పథకాలు వచ్చేయా లేవాని ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహింస్తున్నామని తెలిపారు. మండలంలోని లింగంపేట్, ఐలాపూర్,జగదాంబ తండా,కన్నాపూర్, కోమటిపల్లి,ఒంటరిపల్లి, పోతాయిపల్లి,ం ామాయపల్లి,సురాయిపల్లి,రాంపల్లి స్కూల్ తాండ,వివిధ గ్రామాల్లో నిరసనల మధ్య గ్రామసభలు కొనసాగింది.ఆత్మీయ భరోసలో అనర్హుల పేర్లు రావడంపై అధికారులను నిల తీయడంతో గ్రామసభలోనే అనర్హుల పేర్లు తొలగించారు.లిస్టులో పేరు రాని వాళ్ళు గ్రామసభలో అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, తహసిల్దార్ నరేందర్,వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, గ్రామ కార్యదర్శి అశ్వక్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్,పోల్కంపేట్ గ్రామ మాజీ ఎంపిటిసి బండారి శ్రీనివాస్ రెడ్డి,వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు,గ్రామ కార్యదర్శులు, వివిధ గ్రామ అంగన్వాడి టీచర్లు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు,కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ వాల్ పోస్టర్ విడుదల

**సూర్య, బోధన్**



నిజామాబాదు జిల్లా బోధన్ నియోజకవర్గం సాలూరు మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి నిజామాబాద్ జిల్లా కమిటీ సాలూరు మండల కమిటీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీకి సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యే.షాల గంగాధర్ మాట్లాడుతూ., కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు నెలకు 300 రూపాయలు మాత్రమే పెన్షన్ ఇస్తుంది. దాన్ని ఐదువేలకు పెంచాలని అట్లాగే ఉపాధ్యాయుని పని దినాలు వంద రోజులకు బదులు సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కనిపించాలని, అంతో దయ కార్డులు ప్రతి వికలాంగుడికి ఇవ్వాలని, ఇల్లు లేని వికలాంగు లు ఇల్లు నిర్మించుకుంటే కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారికి ఉద్యోగాల ంగా నియమించాలని, తదితర సమస్యల పరిష్కారం చేయాలని ఢిల్లీకి వెళ్ళటం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 10వ తారీఖు ఢిల్లీలో మహా ధర్న ఉంది. ఈ ధర్నాకు నిజాంబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వికలాంగులందరూ పెద్ద ఎత్తున తరంగాలలో పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలూరు మండల అధ్యక్షులు షేక్ నజీర్, మండల కార్యదర్శి సింగాడి లక్ష్మణ్, బోధన్ పట్టణ కార్యదర్శి శంకర్ గంపల, ఉపా ధ్యక్షులు సిరిగిరి దేవదాస్, దత్తు, గంగవ్వ, రామవ్వ, లక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# సభల్లో వచ్చిన వివరాలను పకడ్బందీగా ఆన్లైన్ లో అప్డేట్ చేయాలి...

## - తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ విడియో కాన్ఫరెన్స్...

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన ప్రజా పాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయని అట్టి వివరాలు గ్రామ సభలు ఆమోదంతో, విచారణలు చేపట్టిన తరువాత డేటా ఎంట్రీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీ డీఓ లు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాలుగు పథకాలకు సంబంధించిన వాటిపై గ్రామ, వార్డు సభల్లో విచారణ చేపట్టిన పిదప వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరాలను పరిశీలించి డేటాను ఆన్ లైన్ లో పొందపరచాలని తెలిపారు. రేపటితో సభలు ముగిసిపోనుండడంతో డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 26 నుండి పథ కాలు ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ రోజు వరకు అయిన సభల్లో వచ్చిన వివరాలను పకడ్బందీగా ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని అన్నారు. జిల్లాలో సమస్యలు తలెత్తకుండా గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నందులకు యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యములో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించిన గురుకుల విద్యార్థులు

**సూర్య,బీర్కూర్.**



బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో గురువారం రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేతాజీ జయంతి సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థులకు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. ఫ్రెండ్స్ యూత్ ఉపాధ్యక్షుడు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి, శిక్షణ ఇచ్చి, జై హింద్ అనే ఉత్తేజ పూరితమైన నినాదాలు మరియు మొట్టమొదటి స్వాతంత్ర భారత ప్రభుత్వాన్ని అండమాన్ లో ఏర్పాటు చేసిన ఘనత నేతాజీదని, స్వాతంత్రం ఒకరు ఇచ్చే భిక్ష కాదు యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు అని తెలియజేసిన గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని విద్యార్థులకు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ సరిత, మరియు ఉపాధ్యాయ బృందం, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇరువర్గాలకు సమన్యాయం పాటించాలని సబ్ కలెక్టర్ ని కలిసిన బీర్కూరు గ్రామ ప్రజలు

**సూర్య,బీర్కూర్.**

బీర్కూర్ మండలంలో ఇరు వర్గాలకు సమన్యాయం పాటించాలని గురువారం రోజు బీర్కూర్ గ్రామ ప్రజలు సబ్ కలెక్టర్ కి కలసి వినతి పత్రం అందజేశారు. బీర్కూరు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా గత సంవత్సరం నుండి రోడ్డుకు ఉన్నటువంటి దుకాణ సముదాయం గుండా డ్రైనేజి పనులు మరియు రోడ్డు విస్తరణ 43 ఫీట్లకు చేయాలని గత సంవత్సరంలో తీర్మానం గ్రామపంచాయతీ ద్వారా చేశారు. కానీ ఒక వర్గానికి చెందిన దుకాణ సముదాయాలు కూల్చకుండా డ్రైనేజీ పనులను పూర్తి చేయనీయకుండా కాలయాపన చేస్తున్నారని ఇరువైపుల డ్రైనేజీ పనులు పూర్తిచేసి రహదారి పనులు త్వరగా ముగించాలని, గతంలో తాహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చినా కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని సంబంధిత కాంట్రాక్టర్ కి మరియు ఆర్ అండ్ బి వారికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని సమస్యను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అందరికీ సమన్యాయం పాటించి గ్రామం అభివృద్ధి చెందే విధంగా పాటుపడాలని గ్రామ ప్రజలు సబ్ కలెక్టర్ కి తెలియజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మేకల గాలయ్య, వడ్ల బస్వరాజ్, యాట వీరేశం, ప్రవీణ్, బాలు తదితరులు ఉన్నారు.



# మైనారిటీ పాఠశాలల్లో చేరాలని విస్తృత ప్రచారం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశం కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకో వాలని కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని పలు గ్రామాల్లో ఆయా పాఠశాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది ప్రచారం చేపట్టారు. బిచ్కుందలోని బాలుర పాఠశాల, కళాశాలకు చెందిన అధ్యాపకులు బుడ్మి, తాడ్కోల్, బీర్కూర్, నసరుల్లాబాద్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ప్రచార కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా 5వ తరగతిలో పూర్తి సీట్లతో పాటు ఇంటర్ ఫస్టీయర్ ఎంపీసీ, బైపీసీల్లో 40 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మైనారిటీ విద్యార్థులకు 75 శాతం, నాన్ మైనారిటీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వేషన్ల ప్రకారం కేటాయిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిల్, కాశీనాథ్, మజర్, వెంకట్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలలో రైతులకు రుణాలు ఇవ్వాలి

## - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటగౌడ్ డిమాండ్

**సూర్య,లింగంపేట్**



సొసైటీలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఆయన గురువారం లింగంపేట్ మండల విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లింగంపేట్, నల్లమడుగు,శెట్పల్లి సంగారెడ్డి,సొసైటీల పరిధిలోని రైతులకు పంట రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వందలాది మంది దరఖాస్తులు చేసుకుంటే ఇప్పటివరకు రుణాలు మంజూరు చేయలేదని అన్నారు.వెంటనే సంబంధిత అధికారులు పాలకవర్గ సభ్యులు స్పందించి రైతులకు పంట రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు.లేనిచో రైతులతో పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు.

# జుక్కల్ గ్రామసభల్లో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్


**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




అర్హులైన పేదలకు పథకాలు అమలు పరచడం జరుగుతుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం పెద్దకోడప్గల్ మండలం లింగంపల్లి, జుక్కల్ మండలం బంగారుపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో సబ్ కలెక్టర్ పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి పథకాలు అమలు కొరకు గ్రామసభలో జాబితాలను చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి వాటిలో అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలియజేయాలని అన్నారు. ఇంతకు ముందు దరఖాస్తు సమర్పించనీ వారు ప్రస్తుత గ్రామసభల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూంపల్లి లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో భూంపల్లి గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘ సభ్యులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., నేటి యువత మహనీయుల అడుగుజాడలలో నడవాలని, యువతకు స్ఫూర్తి నేతాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి..

## - నగర వస్త్ర వ్యాపారులకు సూచనలు,, - నగర ఏసిపి రాజా వెంకటరెడ్డి..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వస్త్ర వ్యాపారులకు (మర్చేంట్) ఓనర్స్ కి ప్రస్తుతం జరుగున్న దొంగతనాలు, సైబర్ నేరల పై అవగాహన కలిగి ఉండాలని మోసపోకుండా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని నగర ఏసిపి రాజా వెంకటరెడ్డి వస్త్ర వ్యాపారులకు సూచించారు. ఈ మేరకు గురువారం జవహర్ రోడ్డు లో గల వస్త్ర భవన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర ఏసిపి రాజా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఫిసికల్ సెక్యూరిటీ గార్డు లను నియమించుకోవాలి. హై సెక్యూరిటీ లాక్ లను వాడాలి, బిజినెస్ %ష్ట్రశీబతీం% తరువాత గోల్డ్ మరియు క్యాష్ సేఫర్ లో భద్రపర్చాలి, సేఫర్ లు ఎవరికీ




కనిపించని ప్లేస్ లో పెట్టాలి,క్యాష్ ట్రాన్సక్షన్స్ ను తగ్గించి, డిజిటల్ ట్రాన్సక్షన్స్ మాత్రమే చేయాలి,షాప్ లల్లో హై రిజల్యుషన్ సీసీటీవీ కెమెరాలు బిగించాలి, వాటిని క్లౌడ్ స్టోరేజ్ కి అనుసంధానం చేయాలి,షాప్ లల్లో అలారం సిస్టం ని ఇన్స్టాల్ చేసుకోవాలి, వాటిని పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేయాలి, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఏ విధంగా నడుచుకోవాలో పని వాళ్లకు ముందే ట్రయల్ చేపించాలి,సరి పడు గూర్ఖాలని నియమించి, తగు పెట్రోలింగ్ ని ఏర్పాటు చేయాలి, %ఖీబఅఱష% బటన్స్ ని ఏర్పాటు చేసుకొని అవసరం అయినప్పుడు ఉపయోగించాలి, క్యాష్, గోల్డ్ తరలించే వాహనాల కు %+ూా% ట్రాకెర్స్ ను ఏర్పాటు చేయాలి, దొంగతనం, దొమ్మి, డామేజెస్ సెక్యూర్ కంప్రెహేన్సివే ఇన్సూరెన్సు కవరేజ్ చేపించాలన్నారు. ఈ కార్యక్రమం వన్ టౌన్ పరిధిలో ఎస్ హెచ్ ఓ రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది వస్త్రా వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య మాక్లూర్**

మండలంలోని చిక్లీ గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజశేఖర్, శేఖర్,రాకేష్ ,రంజిత్,గంగాధర్,షబ్బీర్, నవీన్,రాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి కోసం తప్పని తిప్పలు..

**సూర్య .బీర్కూరు.**



బీర్కూర్ మండలంలోని సంబాపూర్ గ్రామంలో గత ఐదు రోజుల నుండి మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నామని గ్రామస్తులు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే బీర్కూరు మండలంలో నూతనంగా ఏర్పడినటువంటి గ్రామపంచాయతీ సంబాపూర్ గ్రామమని గ్రామంలో ఉన్నటువంటి ఏకైక బోరు చెడిపోవడంతో గత ఐదు రోజుల నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పంట పొలాల్లో నుండి నీళ్లు తెచ్చుకుంటున్నామని ఊరిలో ఉన్నటువంటి మిషన్ భగీరథ నల్ల ద్వారా కూడా నీళ్లు రావడం లేదని ఇంటి వాడకం కోసం మరియు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని గోడు వెళ్లబోసుకున్నారు. దయచేసి అధికారులు మరియు నాయకులు స్పందించి మా గ్రామంలో ఉన్నటువంటి బోరు రిపేరు చేయించి తాగునీటి తిప్పలు తప్పే విధంగా చూడాలని వారు తెలియజేశారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**సూర్య మాక్లూర్**



సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. మండలంలోని చిక్లీ,వల్లాభపుర్,మెట్ పల్లి,మాదాపూర్ గ్రామలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ గుర్తు చేశారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామసభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకొని వారితో పాటు,అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుంచి కూడా ఆర్జీలు స్వీకరించారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలు,అనవసర ఆందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సుపరిండెంట్ లక్ష్మారెడ్డి,మిషన్ భగీరథ ఏఈ అనిల్ కుమార్,గ్రామ కార్యదర్శి నవీన్,కారోబారి సాయిలు,కాంగ్రెస్ నాయకులు షబ్బీర్,బోజన్న,కంఠం రమేష్,రంజాన్,తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలలో రైతులకు రుణాలు ఇవ్వాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటగౌడ్ డిమాండ్**

**సూర్య,లింగంపేట్**

సొసైటీలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆయన గురువారం లింగంపేట్ మండల విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లింగంపేట్, నల్లమడుగు,శెట్పల్లి సంగారెడ్డి,సొసైటీల పరిధిలోని రైతులకు పంట రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వందలాది మంది దరఖాస్తులు చేసుకుంటే ఇప్పటివరకు రుణాలు మంజూరు చేయలేదని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు పాలకవర్గ సభ్యులు స్పందించి రైతులకు పంట రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి...

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మలక్ పేట్ ఎమ్మెల్యే హైమద్ బిన్ అబ్దుల్లా బలాల ప్రభుత్వ ఉర్దూ మీడియం 46 మంది పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని తన చేతుల మీదుగా ఉచిత స్టడీ మెటీరియల్ సాలరే మిల్లాత్ మోడల్ పేపర్, ఆల్ ఇన్ వన్ క్యూస్షన్ బ్యాంక్ లను పంపించేశారు.. ఈ సందర్భంగా మలక్ పేట్ ఎమ్మెల్యే హైమద్ బిన్ అబ్దుల్లా బలాల మాట్లాడుతూ.. రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ అహ్మద్, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, నిజామాబాద్ టౌన్ ప్రెసిడెంట్ షకీల్ ఫజిల్ హైమద్, మండల ప్రెసిడెంట్ అర్షద్ ఖురేషి పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**సూర్య ముప్కాల్:**

మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, వెంచిర్యాల, నల్లూర్, రెంజర్ల, నాగంపేట్ గ్రామాల్లో గురువారం రోజున నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు సిద్ద రమేష్ మాట్లాడుతూ భారతదేశపు అత్యంత ప్రజాదారణ పొందిన స్వాతంత్య సమర యోధుల్లో నేతాజీ ఒకరన్నారు. ఆయన జాతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు,కమిటీ సభ్యులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాజంపేట మండలంలో పలు గ్రామంలో గ్రామ సభలు..

**సూర్య రాజంపేట**





రాజంపేట మండలంలోని పాలు గ్రామంలో గ్రామ సభలు నిర్వహించారు. పొందుర్తి, కొండాపూర్, షేర్ శంకర్ తాండ, గుడి తాండ గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సంబంధిత విషయాలపై గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అపర్ణ, ఎంపీడీవో రఘురాం, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ దరఖాస్తు ఫారాలను గ్రామ పంచాయతీల్లో సమర్పించారు. గ్రామ సభల ద్వారా పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన వారిని గుర్తించే ప్రయత్నం చేశారు.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన ప్రైవేట్ కళాశాలల యజమాన్యం

**సూర్య కామారెడ్డి**

పెండింగ్లో ఉన్న బోధనా రుసుములను ఆర్ టీ ఎఫ్ రుసుము లతో పాటు బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం రోజున ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ ను కలిసికోరడం జరిగింది. ఈ సందర్బంగా ఆయనను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలో యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని యాజమాన్యాల బృందం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్లో ఉన్న అర్ టీ ఎఫ్ బకాయిలను బోధన రుసుమును మరియు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే అధికారులతో మాట్లాడి విడుదల చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. షబ్బీర్ అలీ స్పందించినందుకు కళాశాల యజమాన్యాల తరఫున గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల యాజమాన్యాల కోరిక మేరకు షబ్బీర్ అలీ స్పందించినందుకు సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువాతో పూల బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి, సత్యం, బాలాజీ రావు,విజయ్, దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా గ్రామసభ...!!!!

**సూర్య ముప్కాల్**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజాపాలన–ప్రజాసంక్షేమ' పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ముప్కాల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి స్రవంతి అధ్యక్షతన గ్రామసభ చేపట్టగా మొదటగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాను చదివి వినిపించారు. 177 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఎంపిక కావడం జరిగిందన్నారు. అదేవిధంగా రుణమాఫీ రూ.2 లక్షల పొందిన రైతులు 163 మంది వివరాలు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కోరకు 1,467 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్హులైన 600 మంది జాబితాను వెల్లడించారు. మరో కొద్దీ మంది వివరాలు రానున్నట్లు అధికారులు గ్రామస్తులకు సభ ద్వారా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వివరాల్లో జాప్యం జరిగిందని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహించారు. ఈ విషయంలో కొద్దీ సేపు గ్రామసభ రసాభాసగా మారింది. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం యధావిధిగా గ్రామసభ కొనసాగింది. సర్వే పక్రియలో భాగంగా ప్రభుత్వ భూములను గుర్తించడం జరిగిందన్నారు. దాదాపు 60 ఎకరాల విస్తీర్ణం గల పలు రకాల భూములు గుర్తించారు. రేషన్ కార్డుల కోరకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితా చదివారు. అందులో 153 మందిని గుర్తించి రేషన్ కార్డులు అందివ్వనున న్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ ఆనంద్, తహశీల్దార్ కృష్ణ, వ్యవసాయ అధికారి సాయికృష్ణ, ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, ఏపీవో ఇందిరా, పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..